# Best wishes to all my student friends

by Narendra Modi 4. March 2010 01:00

మిత్రులారా,

మార్చినెల అంటే అది పరీక్షలకాలం. బోర్డు పరీక్షలు మొదలయ్యాయి. విద్యార్థులకి, తల్లిదండ్రులకి కూడా ఇది చాలా ముఖ్యమైన రోజు.

నా తోటి మిత్రులారా, పదవతరగతి, పన్నెండవతరగతి పరీక్షలకి వెడుతున్న దేశభావితరాలవారందరికి వారి ప్రయత్నంలో విజయాన్ని ఆకాంక్షిస్తున్నాను.

సాధించినదేదైనా కఠోరశ్రమ, దీక్ష, అంకితభావాలలోనే పాదుకొని ఉంది. జీవనప్రయాణంలో ఉత్తమమైన అధ్యయనాలన్నీ పరీక్షింపబడతాయి. ఆ రకంగా చూస్తే మనమందరమూ జీవితంలో విద్యార్థులమే.

ఇక్కడ స్వామి వివేకానంద మాటలను ఉట్టంకించదలుస్తున్నాను--'లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించేవరకు ఆగకండి'.

పరీక్షలంటే జీవితంలో ఒక భాగం అని అంటారు. మీ బాధలన్నీ వెనక్కు నెట్టేసి విజ్ఞానంకోసం పాటుపడండి. ఫలితాలు వాటంతట అవే అనుసరిస్తాయి.

చివరగా, మీతో నా విజయసూత్రాన్ని పంచుకుందామనుకుంటున్నాను.

"కోరిక + స్థిరత్వం = దృఢనిశ్చయం. దృఢనిశ్చయం + కఠినశ్రమ = విజయం".

నాకు తెలుసు, మీలో ప్రతి ఒక్కరు మన దేశపు బంగరు భవితకి తోడ్పడగల శక్తిమంతులే నని. నా విద్యార్థిమిత్రులందరికీ శుభాకాంక్షలు.

భవదీయ,



Copyright © 2009 NarendraModi.com